# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 02 ఆగస్టు , 2026 | పేజీలు :6



వివరాలు మెయిన్‌లో

**నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం**

## విద్యుత్ ఏఈ, ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

**ప్రజాపక్షం/నిడమనూరు :** నిడమనూరు విద్యుత్ శాఖ లో అవినీతి ఆరోపణల దృశ్య ఏఈ మరో ఇద్దరు ఆ శాఖ సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తూ విద్యుత్ శాఖ మిర్యాలగూడ డివిజనల్ డిఈ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణల దృశ్య విచారణ జరిపిన అధికారులు ఆరోపణలు నిజమని తేలడంతో నిడమనూర్ విద్యుత్ శాఖ ఏఈ జె శరత్ కుమార్, ముకుందాపురం జేఎల్‌ఎం ముడి నాగ య్య, గతంలో పార్వతీపురంలో ప్రస్తుతం తిరుమలగిరి సాగర్ లో విధులు నిర్వహిస్తున్న వి మద నాచారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఏఈ పై పలువురు రైతులు అవినీతి ఆరోపణలు చేయడంతో అధికారులు విచారణ జరిపారు. ఇందులో మిగిలిన ఇద్దరు సిబ్బందికి కూడా ప్రమే యం ఉన్నట్లు తేలడంతో వారిని విధుల నుండి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో సంబంధిత కార్యాలయాలను విడిచి వెళ్ళవద్దని సూచించారు.

### మోదీ కార్మిక వ్యతిరేక విధానాలపై
# ఎదురొడ్డి పోరాడుదాం


వివరాలు మెయిన్‌లో

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు

ఉద్యోగ వేతనాల పెంపు, కాంట్రాక్ట్ కార్మికులు, అంగన్‌వాడీలకు, ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ : ఎం. నరసింహ



వివరాలు మెయిన్‌లో

## బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

## ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతి





**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన శనివారం కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరు గ్రామ పరిధిలోని లారీ అసోసియేషన్ వద్ద జరిగింది. హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డకు చెందిన గడ్డం లోకేష్ (19), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్ పేట గ్రామానికి చెందిన చల్లా అనిల్ (20) లు ఇద్దరు దగ్గర బంధువులు వీరు మఠంపల్లిలోని ఓ ఫంక్షన్‌కు వెళ్లి బైక్‌పై తిరిగి వెళ్తుండగా చిలుకూరు గ్రామ పరిధిలోని కవిత జూనియర్ కళాశాల దగ్గరకు రాగానే ప్రమాదవశాత్త బైకు అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో ఇద్దరికి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు గడ్డం లోకేష్ తండ్రి నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ మోహన్ తెలిపారు. ఘటన స్థలాన్ని కోదాడ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు.

**ద్విచక్ర వాహనాన్ని బోలోరో ఢీకొట్టడంతో యువకుడు మృతి**

మండల పరిధిలోని సీతరాంపురం గ్రామం వద్ద ద్విచక్ర వాహనంను బోలోరో వాహనం ఢీకొట్టడంతో ఒక యువకుడు మృతి చెందడంతో పాటు మరో వ్యక్తి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలం కేంద్రంకు చెందిన ఫోటోగ్రాఫర్ భూక్య నర్సింహా ఇదే మండలం బోజ్యతండాకు చెందిన గుగులోతు గోపి ఇద్దరు బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన బోలోరో వాహనం ఢీకొట్టడంతో నర్సింహా (19) అక్కడికక్కడే మృతి చెందాడు. గోపికి తీవ్రగాయాలు కావడంతో అతన్ని 108 వాహనంలో చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. మృతుడు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ తెలిపారు.

## నిందితుడికి ఐదు నెలల జైలుశిక్ష

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పోలీస్‌స్టేషన్‌లో నమోదైన బైక్ చోరీ కేసులో నిందితుడికి న్యాయస్థానం ఐదు నెలల సాధారణ కారాగార శిక్ష విధించింది. ఎస్ఐ పి. విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం 2026లో నమోదైన కేసును విచారించిన నల్లగొండ న్యాయ ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ (మద్యనిషేధం, ఎక్సైజ్) న్యాయస్థానం నిందితుడు గువ్వల శబరీష్ పై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించింది.దీంతో నిందితుడికి ఐదు నెలల సాధారణ కారాగార శిక్ష, రూ.5వేల జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.ఈ కేసులో ప్రభుత్వ తరఫున సహాయ ప్రభుత్వ అభియోగాధికారి జి.అరుణ వాదనలు వినిపించగా, దర్యాప్తు అధికారిగా అప్పట్లో ఎస్ఐగా ఉన్న ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ పి. విష్ణుమూర్తి సమర్పించిన పటిష్టమైన సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడికి శిక్ష పడింది.ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసిన కోర్టు విధుల అధికారి ఎం.శ్రీను, సమన్వయ అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పి అభినందించారు.

## ‘ఉపాధి’ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఉపాధి హామీ పథకంలో ప్రారంభమైన దగ్గర నుంచి పని చేస్తున్న సిబ్బంది ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ వారిని రెగ్యూలర్ చేయకపోవడం, పనికి తగ్గ వేతనాలు ఇవ్వకపోవడం చాల బాధకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోందని, దానికి సిబ్బంది కష్టపడి పని చేస్తూ ప్రభుత్వానికి గౌరవం తీసుకరావడంతో పాటు పేద ప్రజలకు పని దినాలు కల్పిస్తున్నారని అటువంటి వారికి ప్రభుత్వం వేతనాలను పెంచాల్సింది పోయి వారిని సమ్మె వరకు తీసుకరావడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా వెంటనే వారితో చర్చించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్‌యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పి కె.నర్సింహ్మా

**ప్రజాపక్షం/సూర్యాపేట:** శాంతిభద్రతల పరిరక్షణ దృశ్య జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కలగకుండా సవ్యంగా కొనసాగించడానికి ఆగస్టు 1 నుంచి ఈనెల 31వ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్టు అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పి కె.నర్సింహా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని, సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేదిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు దురుద్దేశ్యంతో నేరాలకు ఉసిగొలిపెట్టవంటి ఆయుదాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారితీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేదించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డిజెలు వంటి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని సూచించారు.

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా నల్లగొండ జిల్లా పోలీసుల విశేష విజయాలు

### 124 మంది చిన్నారులకు సంరక్షణ
### 108 మంది యజమానులపై కేసులు: జిల్లా ఎస్పి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పిల్లల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన, నిరాశ్రయులైన, ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తున్న చిన్నారులను గుర్తించి రక్షించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పోలీసు శాఖ విశేష ఫలితాలు సాధించిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ జూలై నెల మొత్తం ప్రత్యేక కార్యాచరణగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో జిల్లా పోలీసు శాఖలోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తదితర శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.రైస్ మిల్లులు, బేకరీలు, హోటళ్లు, వర్క్‌షాపులు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా మొత్తం 124 మంది చిన్నారులను సంరక్షించినట్లు వెల్లడించారు. వీరిలో 122 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు.రక్షించిన చిన్నారులందరినీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరిచి,వారి కుటుంబ వివరాలను సేకరించిన అనంతరం చట్టపరమైన నిబంధనల మేరకు తల్లిదండ్రులకు అప్పగించడం లేదా అవసరమైన సంరక్షణ గృహాలకు తరలించడం జరిగిందని తెలిపారు. అలాగే వారి విద్య, పునరావాసం, సంక్షేమం కోసం సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.



## అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/మునగాల:** అన్ని దానాల్లో కన్న అన్న దానం చాల గొప్పదని దేవాలయ కమిటి చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని స్వయంభుగా వెలసిన శ్రీ వెంక టేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదా తలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామా రావు ధనలక్ష్మి, పయిడిమర్రి రమేష్ హారిణి దంప తులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవా లయ కమిటి చైర్మన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, నాయ కులు నరాల వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి మోహన్ రెడ్డి, ఏనుగుల శంకర్‌రావు, మండవ వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై కంది విత్తనాలు

**ప్రజాపక్షం/మునగాల:** మండలంలో ఆరుతడి పంటలను ప్రోత్సాహించాలని ఉద్దేశ్యంతో వ్యవసా యశాఖ కంది విత్తనాలను సబ్సిడిపై కేటాయిం చారు. 100 కిలోల కంది పిఆర్‌జి 176 రకం విత్త నాలు మండల వ్యవసాయ అధికారి కార్యా యంలో రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవ సాయ శాఖ అధికారి బి.రాజు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 4కేజీల సంచి పూర్తి ధర 520 రూపాయలు కాగా సబ్సిడిపై 400 రూపాయలకే లభిస్తుందని, కావాల్సిన రైతులు పట్ట దార్ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో కార్యా లయంలో సంప్రదించాలని కోరారు.

## నల్లా కనక్షన్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని కేసారంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే నల్లా కనెక్షన్లు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘం అధ్యక్షురాలు ఆశ అధికారులను కోరారు. శని వారం మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులతో కలిసి మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ వద్దకు మిషన్ భగీరథ పైపులైన్ వచ్చి ఉందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కనెక్షన్లు ఇస్తే నీటి సమస్య ఉండదన్నారు. నల్లాలు లేకపోవడంతో తాము ఇండ్లలో నివాసం ఉండే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రఫీ, రవి, పావని, రేణుక, సుశాంత్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన పట్టణ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటిని శనివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఊరే జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కొత్త వెంకటే శ్వర్లును ఎన్నుకోవడం జరిగింది. ఆర్యవైశ్య యువ జన సంఘం అధ్యక్షులుగా బూరుగు శివశంకర్, కార్యదర్శిగా సముద్రాల అజయ్‌కుమార్, కోశాధికా రిగా కామిశెట్టి వంశీకృష్ణలను ఎన్నుకోవడం జరి గింది. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులందరిని ఆర్యవైశ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించి, అభినందించారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి విద్యా ప్రమాణాలు పెంచాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని కరివిరాల గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీ లించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థు లకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకం, హస్టల్ వసతి, పరిశుభ్రత, భద్రత ఏర్పాట్లు, విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితులను క్షుణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పౌష్టికా హారం అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అన్నారు. విద్యార్థులకు కలుషితమైన ఆహారం, పురు గులు ఉన్న భోజనం అందుతున్నట్లు వస్తున్న ఫిర్యా దులు అత్యంత బాధాకరమని, చిన్నారుల ఆరో



గ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. నాణ్యతలేని ఆహారం కార ణంగా విద్యార్థులు వాంతులు, విరోచనాలు వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు.

# మునగాలలో అనుమతిలేకుండా వాటర్‌ప్లాంట్ నిర్వహణ



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని 4వ వార్డులో గ్రామపంచాయతీ అనుమతిలేకుండా గత కొంతకాలంగా వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నారు. గ్రామంలో సూర్య వాటర్ ప్లాంట్ పేరుతో కొంతకా లంగా నిర్వహిస్తున్న యాజమాని తాగునీటి విష యంలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా, శుద్దిచేయకుండా తాగునీటిని వినియోగదా రులకు విక్రయిస్తున్నట్లు పలువురు ఆరోపించారు. గ్రామంలో మిగిలిన వాటర్ ప్లాంట్ యాజమానులు 20 లీటర్ల క్యాన్‌ను రూ.10 లకు విక్రయిస్తుండగా సూర్య వాటర్ ప్లాంట్ యాజమాని మాత్రం రూ.5 లకే విక్రయిస్తుండటంతో ఎక్కువ మంది ఇదే ప్లాంట్ నుంచి తాగునీటిని తీసుకెళ్తున్నారు. కాగా తాగునీ టిని శుద్ది చేయకుండానే నేరుగా బోరు నీటిని విని యోగదారులకు అందిస్తున్నట్లు పలువురు తెలిపారు. ఇదేమిటని అడిగిన వినియోగదారులకు నా ఇష్టం మీకు ఇష్టం అయితే తీసుకువెళ్లండి అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నాడని పలువురు వినియోగదారులు తెలిపారు.

# అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులైన కుక్కడపు బాలకృష్ణని హుజూర్‌నగర్ పట్టణంలో శనివారం ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దూళిపాళ శ్రీనివాస రావు మాట్లాడుతూ హుజూర్‌నగర్ కోర్టులో న్యాయ వాదిగా పనిచేస్తున్న బాలకృష్ణ విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొనే వారిని ప్రజా సమస్యలపై నిరం తరం పోరాడుతూ న్యాయవాది వృత్తిని ఎంచుకుని గత 30సంవత్సరాలుగా ప్రముఖ న్యాయవాదిగా మంచి గుర్తింపు సంపాదించారని అన్నారు. సమా జంలో మంచి గుర్తింపు పొందిన బాలకృష్ణను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తించి పిపిగా నియమించడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీత కుక్కడపు బాలకృష్ణ మాట్లాడుతూ



తన నియమాకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సాముల రామిరెడ్డి, హుజూర్‌నగర్ బార్ అసోసియే షన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ఏ ఒక్కరి ఓటు పోకుండా చూడాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కేంద్ర ప్రభు త్వం చేప ట్టిన సమగ్ర ఓటర్ల సవరణ కార్య క్రమంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా పోకుండా ప్రజాప్రతి నిధులు, బిఎల్ఓలు కృషి చేయా లని మాజీ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో చేప ట్టిన సర్ ప్రక్రియను కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్‌తో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు.



ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ప్రతి వార్డులో రివ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియలో ప్రజలంతా భాగస్వాములై తమ ఓటును ఎన్యుమ రేట్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బిఎల్ఓలు ఓటర్లకు అందుబాటులో ఉంటూ వారికి అవగాహన కల్పిస్తూ వంద శాతం సర్ ప్రక్రియను పూర్తి చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేం దర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పిల్లల రమేష్ నాయుడు, అరవింద్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బిఎల్ఓ, బిఎల్ఏలు పాల్గొన్నారు.



## ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** విద్యార్థులు క్రమశిక్షణతో నిత్యం కళా శాల తరగతులకు హాజరవుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపు చ్చుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సులోచన రాణి విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. శనివారం నడిగూడెం మండల కేంద్రం లోని కెజిబివి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 187 మంది విద్యార్థు లను నమోదు చేసినందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డి. విజయనాయక్, అధ్యాపకులు శ్రీధర్, కృష్ణ, మహేష్, వీరన్న, ఈశ్వర్, వెంకటేశ్వర రావు, శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన తప్పనిసరి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేటి సమాజంలో విద్యార్థిని, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ పి. నీరజ అన్నారు. శనివారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, విద్యార్థి కౌన్సిలర్ గణేష్, జిల్లా మహిళ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చట్టాలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల అక్రమ రవాణా, మాదకద్ర వ్యాల నివారణ, ఫోక్సో, బాల్య వివాహాల నిరోధక చట్టం, అత్యవ సర టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ సేవలు తదితర అంశాలపై సమగ్ర అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ సెంట్రల్ అడ్మిన్ హేమలత, సఖి విభాగం శైలజ, సాధికారత విభాగం రేవతి, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, సైదులు, నర్సింహారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని జాతీయ కీటక జనిత ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్ధి అన్నారు. శనివారం మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షకాల సీజన్‌లో డెంగ్యూ, మలేరియా జ్వరాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్‌రాజు, స్టాఫ్‌నర్సు లక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, నాగమణి, ఫార్మసి ఆఫీసర్ శాంతయ్య, స్వీపర్ వెంకటమ్మ పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రపంచతల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఇంద్రపాలనగరంలో శనివారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు ప్రసవం అయిన అర్ధగంటలోపే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం ఎంతో శ్రేష్ఠ మైనవి, జీవితకాలం ఆరోగ్యవంతంగా ఉండేందుకు దోహదపడతా యని గర్భిణీలను ఉద్దేశిస్తూ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిడిఓ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్, సూపర్ వైజర్ సుజాత,పోషణ అభియాన్ అశోక్,అంగన్వాడీ టీచర్లు,ఆశావ ర్కర్లు,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి పాఠశాలలో బోనాల వేడుకలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలు, ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయ బద్ధంగా దుస్తువులను ధరించి పోతురాజు వేషాలు, బోనాలతో అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ కట్ట వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆచార, సాంప్రదాయాలు, పండుగలు విద్యార్థులు స్వయంగా నిర్వహించడంతో వారికి పండుగల పట్ల పూర్తి అవగాహన వస్తుందని అన్నారు. ఆట, పాటలు, నృత్యాలతో విద్యార్థులు అందరిని అలరించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ కట్ట శిరీషరెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటల పరిశీలన

**ప్రజాపక్షం/మునుగోడు** : మండల వ్యవసాయ అధికారులు చీకటిమడి గ్రామంలో శనివారం పత్తి పంటలను పరిశీలించారు.ఈసందర్భంగా ప్రస్తుత వానాకాలం సీజన్లో ఎల్ నినో పరిస్థితుల ప్రభావం ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు మండల వ్యవసాయ అధికారి పద్మజ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన జొన్న ,సజ్జ ,మినుములు, నువ్వులు, కంది,వేరుశెనగ ,ఆముదము వంటి పంటలు వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలోచీకటి మామిడి సర్పంచ్ జీడిమడ్ల సైదులు మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు,అనంత సాయి,వార్డు మెంబర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సహకరించాలి



**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేకు రైతులు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ రైతులకు సూచించారు. శనివారం మండలంలో సింగారం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వేను ఆయనఅధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆ గ్రామంలోని రైతులు. ప్రభుత్వ సర్వే నంబర్ భూములలో ఉన్న పలు సమస్యలను గ్రామస్థులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలోఆర్‌డిఓ శ్రీదేవి,తహసీల్దార్ నరేష్,ఆర్ ఐ ప్రసాద్,జిపిఓ లింగయ్య, సర్పంచ్,ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతంతో సమానం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తమ్మడపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సామ యశోద మాట్లాడుతూ అమ్మ పాలు అమృతంతో సమానం అని అన్నారు. తల్లిపాలు తాగడం వల్ల శిశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి తల్లి తప్పనిసరిగా తల్లి పాలు తాపించాలని అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎం ఛాయా లక్ష్మి, ఫై మీనా, సాలమ్మ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీఓలను తక్షణమే రద్దు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం, దానికి అనుబంధంగా జారీ చేసిన జీఓల వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, వాటిని తక్షణమే రద్దు చేయాలని మాల మహానాడు ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం నల్గొండలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమల్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల చట్టం2025, జీఓ నంబర్లు 9, 10, 99ల వల్ల మాల, దాని 25 ఉపకులాలకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన సామాజిక న్యాయం పేరుతో అమలు చేస్తున్న ఈ విధానం ఆచరణలో మాల యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తోందన్నారు. 100 పాయింట్ల రోస్టర్ విధానంలో త్వరగా ఉద్యోగ అవకాశాలు వచ్చే ప్రారంభ పాయింట్లలో మాల సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మాలలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య, కార్యదర్శి ఎన్నమల్ల అనిల్, ఉపాధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, రాష్ట్ర కమిటీ మెంబర్ చిలుకూరి అభినవ్, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకన్న, నాయకులు అనుములపూరి సుధాకర్, రావిరాల వరప్రసాద్, బోగరి రవీందర్, ఎర్రమళ్ళ ప్రభాకర్, ఇతర సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెన్ జీ యువతకు కంగనా క్షమాపణలు చెప్పాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద క్రాక్రోచ్ జనతా ఆధ్వర్యంలో జరిగిన చారిత్రాత్మక పోరాటంలో పాల్గొన్న యువత, విద్యార్థుల గురించి కారుచౌక కూతలు కూసిన సినీ నటి, బిజెపి ఎంపి కంగనా రనౌత్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిసి హక్కుల సాధన సమితి కార్యాలయంలో జరిగిన సూర్యాపేట నియోజక వర్గ స్థాయి సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జెన్ జీ ఉద్యమం గురించి, నిరసనకారులను ఉద్దేశించి మురికి కాలువ తరం అని వ్యాఖ్యానించిందని మండిపడ్డారు. క్రాక్రోచ్లను చూస్తే కక్కోస్తుందని, తన జీవితంలో ఇంత అసహ్యకరమైన సంఘటనలు చూడలేదని వారిని ఎవరు కన్నారో, ఎవరు పెంచుతున్నారో అర్థం కాలేదని వ్యాఖ్యానించడం ఆమె మూర్ఖత్వానికి పరాకాష్ట అని, బిజెపి ఎంపిలకు ఇటువంటే సంస్కార వంతమైన మాటలు వస్తాయని ఎలా అనుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, రాజారాం, నాయకులు ముత్యాల భాస్కర్, కొమ్మరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎస్‌కె మీరా సాహెబ్, పల్సా సైదమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమ అరుణ కిరణం నకిరేకంటి అంజయ్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ప్రాంతంలో కార్మిక ఉద్యమాన్ని నడిపి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసి అరుణ కిరణంలా నిలిచిపోయిన కామ్రేడ్ నకిరేకంటి అంజయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నకిరేకంటి అంజయ్య 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడలో పేద ప్రజల కోసం, అందులో కార్మిక వర్గం కోసం కృషి చేసిన నాయకుల్లో నకిరేకంటి అంజయ్య ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు తిరుపతి రామూర్తి పాల్గొన్నారు.

## రెగ్యులర్ సూపరింటెండెంట్‌ను నియమించాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రెగ్యులర్ సూపరింటెండెంట్ నియమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శనివారం ఆయన భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత జిల్లా కేంద్రంలో సరైన వైద్య సదుపాయం లేక హైదరాబాద్ అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రిలో ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఆస్పత్రిలో నర్సింగ్ స్టాఫ్‌కి రెస్ట్ రూమ్ లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైద్య సదుపాయం అందించే డాక్టర్లకే రెస్ట్ రూమ్ లేకపోతే ప్రజలకు ఏ రకంగా వైద్య సేవలు అందిస్తారని ప్రశ్నించారు. వీరితోపాటు కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, బుర్రు అనిల్, గంధమల్ల మాతయ్య లలిత పాల్గొన్నారు.



## ఎరువుల నిల్వల నిర్ధారణ పెండింగ్‌లను వెంటనే పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండల పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాల నిర్వాహకులు, టోకు విక్రయ కేంద్రాల నిర్వాహకులు తమ వద్ద పెండింగ్ లో ఉన్న నిల్వల నిర్ధారణ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎం. ఋషేంద్రమని సూచించారు. శనివారం ఆమె పలు దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతి సారి నిల్వలు స్వీకరించిన తరువాత యంత్రంలో నిల్వల నిర్ధారణను ఎప్పటికప్పుడు నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకుండా వంద శాతం పూర్తి చేయాలని చెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో పెండింగ్ లో ఉన్న నిల్వల నిర్ధారణ అంశాలు కనిపిస్తే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా చలిమల్ల వెంకటరత్నం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన చలిమల్ల వెంకటరత్నం నియమితులయ్యారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోడస్వామి ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం నియామక పత్రాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చలిమల్ల వెంకటరత్నం అందుకున్నారు. పార్టీ పట్ల వెంకటరత్నం చూపిన నిబద్ధతను, ఆయన అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండు నరేందర్, అవంతిపురం గ్రామ సర్పంచ్ వల్దాస్ సుజాత సురేష్, రైనిపాలెం సర్పంచ్ మురళి, మొలకలకాల్వ సర్పంచ్ జోషి గౌడ్ పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** జైగౌడ్ ఉద్యమం జాతీయ కమిటి ఆధ్వర్యంలో ఈనెల 10న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 376వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వట్టికూటి రామారావుగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నేరేడుచర్ల పట్టణంలో జైగౌడ్ ఉద్యమ కమిటి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి, జయంతి వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి నారాయణగౌడ్, శేషగాని నరేష్, కొప్పి లక్ష్మినారాయణ, చామకూరి వీరయ్యగౌడ్, ఆవుల కోటి, సుబ్బు, దొంతగాని వెంకటేశ్వర్లు, బొడ్డు నాగభూషణం, బుడిగ శంకర్, భరత్‌గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.



## తల్లిపాలు శ్రీరామరక్ష

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండలంలోని పారుపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.వాణిశ్రీ మాట్లాడుతూ తల్లిపాలే పిల్లలకు శ్రీరామరక్ష అని అన్నారు. పిల్లలు గంటలోపే తల్లిపాలు తాగాలని దానిలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం హేమ, ఏడబ్ల్యూ టిఎండి కౌసర్ భాను, ఆశ వర్కర్ మంజుల, గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## సంతోషను అభినందించిన అధ్యాపకబృందం



**ప్రజాపక్షం/రామన్నపేట :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ.ద్వితీయ సంవత్సరం చదువుతున్న రావిరాల సంతోష అను విద్యార్థి ప్రతిష్టాత్మక అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలియజేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షాఫలితాల్లో ప్రథమ స్థానం సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచినందుకుగాను సంతోష ఈ ఉపకార వేతనానికి ఎంపికైనట్లుగా తెలియజేశారు. కష్టపడి చదివేవారికి తప్పకుండా తగిన ఫలితం లభిస్తుందని, సంతోషను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచి ప్రతిభావంతులుగా రాణించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రదానాచార్యులుతోపాటు అధ్యాపకులు అభినందించారు.

## గోరింటాకు సంబరాలు

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీగాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థినిలు గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు.కళాశాల ఆవరణలో విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని చేతులకు అందమైన గోరింటాకు అలంకరించుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు సంస్కాతి సంప్రదాయలకు ప్రతీకగా గోరింటాకు సంబరాలు ఉన్నాయని తెలిపారు.విద్యార్ధినిలు తెలుగు సంప్రదాయాలను కాపాడుతూ ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్‌రెడ్డి,ప్రిన్సిపాల్ మారగోని దయాకర్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## డాక్టర్ కిషన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డి.కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా,జిల్లా కార్యదర్శిగా కిషన్ పనిచేసి మూడవ పర్యాయం మళ్లీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు.



## చేనేత చైతన్య మహాసభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/రామన్నపేట** : ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్ జగిత్యాల రోడ్డులోని పద్మశాలి భవన్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి చేనేత మహాసభను జయప్రదం చేయాలని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ, రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని సిరిపురం గ్రామంలో చేనేత చైతన్య మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలో 17 మంది పద్మశాలి మున్సిపల్ చైర్మన్‌లను, కౌన్సిలర్లు కార్పొరేటర్లకు, నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సత్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్,సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి,సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్,డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేష్,మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం,బడుగు రమేష్,సిల్క్ చేనేత సహకార సంఘం డైరెక్టర్ మహేశ్వరం అశోక్ ఉన్నారు.

## సంతోషిమాత ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ సహిత సంతోషిమాత ఆలయంలో ఆలయ చైర్మన్ శాగంటి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో శ్రీ సీతారామాంజనేయ స్వామివారిని, సంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ చైర్మన్ శాగంటి సురేష్‌ని, ఆలయ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణిరవికుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేశ్ పాల్గొన్నారు.

## కిచెన్ గార్డెన్ ఏర్పాటుపై అవగాహన




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రైతులు, గ్రామీణ మహిళలకు కిచెన్ గార్డెన్ ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య యూనివర్శిటి వ్యవసాయ విద్యార్థినులు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి పరిసరాల్లో ఖాళీ స్థలాన్ని వినియోగించుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాజా పోషక విలువలు అధికంగా ఉన్న, సురక్షితమైన కూరగాయలను ప్రతిరోజు పొందవచ్చని తెలిపారు. అలాగే కుటుంబ పోషకాహారం మెరుగుపడటంతో పాటు కూరగాయల కొనుగోలు ఖర్చు తగ్గుతుందని వివరించారు. బెండకాయ విత్తనాల విత్తే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, నేల తయారి, సరైన విత్తనాల దూరం, నీటి యాజమాన్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, కలుపు నివారణ, సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను వివరించారు. కిచెన్ గార్డెన్‌కు అవసరమైన వివిధ రకాల కూరగాయల విత్తనాలు కెవికె గడ్డిపల్లిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్‌లు బి యూనివర్శిటి విద్యార్థినులు రితిక, స్నేహవల్లి, సుచరిత, అనూష, వినయశ్రీ, దివ్య, రైతులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు కృషి మరువలేనిది

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో పశుసంవర్థక రంగ అభివృద్ధికి, రైతులకు మెరుగైన సేవలు అందించడంలో శ్రీనివాసరావు పాత్ర ఎంతో కీలకమైందని పలువురు అధికారులు కొనియాడారు. పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు పదవీ విరమణ పొందిన సందర్భంగా శాఖ అధికారులు, ఉద్యోగులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అంకితభావంతో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు సహకరించిన ఉన్నతాధికారులకు, సహోద్యోగులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డాక్టర్ చిట్టి అంజలప్ప, డాక్టర్ పురంధర్ రావు, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ జైన్, రూపకుమార్, కిషోర్‌లతోపాటు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మధు మృతి తీరనిలోటు

**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** పోగుల మధు మృతి భారతీయ జనాతా పార్టీకి తీరనిలోటని మాజీ శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆత్మకూర్(ఎస్) మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన బిజెపి మండల నాయకులు పోగుల మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. మధు కుటుంబానికి ఎల్లవేళ్లలా అండగా ఉంటామన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంధ్యాల సైదులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రాంరెడ్డి, సర్పంచ్ బయ్యా లింగయ్య, యువ మోర్చా మండల అధ్యక్షుడు గోపగాని భాను, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల నగేష్, నాయకులు పాల్గొన్నారు.



## నరసింహ మృతి సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/మోటకొండూర్** : గౌరెల్లి నరసింహ మృతి సిపిఐకి అతని కుటుంబానికి తీరని లోటని మోటకొండూరు మండల సిపిఐ కార్యదర్శి గాదగాని మాణిక్యం అన్నారు. మండలంలోని చాడలో కామ్రేడ్ గౌరెల్లి నర్సింహ్ మృతి చెందడంతో మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డితో కలిసి నర్సింహ మృత దేహానికి సిపిఐ జండా కప్పి నివాళులర్పించారు. అనంతరం మాణిక్యం మాట్లాడుతూ నర్సింహ్ తన చిననాటి నుండి సిపిఐ పార్టీ పోరాటాలకు ఆకర్షించి ఆత్మకూరు మండలం చాడలో మచ్చ శ్రీహరితోఎన్నో భూపోరాటాలలో పనిచేసిన నాయకుడని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పగాడ సానుభూతి తెలుపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి సోప్పరి సోములు, రాపాక నరసింహులు, సొప్పరి భాగ్యమ్మ, ఎండి ఇసుబ్,సొప్పరి సాయిలు, ముస్తాల రాములు,రాపాక ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బోనాల మహోత్సవం ప్రారంభం



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని మూడు రోజుల పాటు జరగనున్న ఆందోళ్‌మైసమ్మ 21వ బోనాల మహోత్సవం మొదటి రోజు శనివారం గణపతి పూజ,అఖండ దీపారాధనతో ప్రారంభమైంది.దేవాదాయ శాఖ నల్లగొండ సహయ కమీషనర్ భాస్కర్ ముఖ్య అతిధిగా పాల్గొని బోనాల మహోత్సవాన్ని ప్రారంభించారు.నేడు ఉదయం 11గంటలకు గ్రామంలో బోనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది. ఆలయ ప్రాంగణ సమీపంలో భక్తులకు మూడు రోజుల పాటు దాత కొరిమిశెట్టి విజయ్‌కుమార్ శిరిష దంపతులు అన్నదానం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కంచర్ల అశ్విన్‌రెడ్డి,కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్‌బాబు,ధర్మకర్తలు ఈడ్దుల బాబు,నర్సింహ్మా,ఆనంద్‌రెడ్డి,శివ,శ్రీకాంత్,యువరాజ్,మహేందర్‌రెడ్డి,రాజేష్,రాజీవ్, సబిత, పూజారి వల్లురి శివప్ర

## అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం పోరాడుతాం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : కుల వివక్షత సామాజిక అసమానతలు లేని సామ సమాజ నిర్మాణం కోసం పోరాడుతామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఇంచార్జ్ ఇటికల దేవేందర్ మాదిగా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా ఆయనతోపాటుగా దుబ్బరామకృష్ణ మాదిగ పాల్గొనీ మాట్లాడుతూ ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలన వివక్షతకు గురై పేదరికంలోనే మిగిలిపోయామని, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పేదరికన్ని నిర్మూలించేందుకు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఇన్చార్జి పాముకుంట్ల బసయ్య టౌన్ ఇంచార్జ్ పోతగల శ్రీను, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్ల స్వామి, జూలూరు మాజీ సర్పంచ్ యాకరి నర్సింగరావు, గుడి చైర్మన్ నల్ల చిన్న మల్లయ్య పాల్గొన్నారు.



## ముర్రుపాలల్లో వ్యాధినిరోధక శక్తి

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని ఆమనగల్లు రావులపెంట కామేపల్లి శెట్టిపాలెం తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్, చంద్రయ్య, పెద్ద పండుగ సైదులు,డి శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడీ టీచర్స్ అనిత కాంతమ్మ వెంకటరమణ శారద సుభద్రా యాదమ్మ, విమల,నిర్మల పాల్గొన్నారు.

## ఆటో కార్మికులందరూ ఐక్యమత్యంగా ఉండాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఆటో కార్మికులు అందరూ ఐకమత్యంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలని కార్యక్రమానికి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలగోని యాదగిరి గౌడ్ పిలుపునిచ్చారు.శనివారం ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గడియారం ఆటో స్టాండ్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులంతా ఐకమత్యంతో ముందుకు వెళ్తే ఏదైనా సాధించవచ్చు అని ఆయన సూచించారు.ఆటో కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్టియు,టిటిటియు పట్టణ అధ్యక్షుడు వెంకన్న,ప్రధాన కార్యదర్శి బొంత రోశ య్యన దేవరకొండ రోడ్ సాగర్ రోడ్ అధ్యక్షుడు భాషాపాక యాదయ్య,చర్లపల్లి ఆటో స్టాండ్ అధ్యక్షులు యాదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఈదుల వెంకన్న,ఎస్కే బాబా,వెంకన్న,కేశవులు,శివ,చరణ్ నాగయ్య,గని,శంకర్,జానీ,ఇబ్రహీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఎల్నినో ప్రభావం దృష్ట్యా వ్యవసాయ రంగంపై ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు పంటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆలేరు ఏడిఏ నిర్మల, వ్యవసాయ అధికారి, సూపరింటెండెంట్ కుమార్, ఎంఆర్వో హరికృష్ణ, హెచ్వో స్రవంతి, సింగిల్ విండో చైర్మన్ బిక్షం, గ్రామ సర్పంచ్ లింగయ్య, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రజాపక్షం/చండూరు:** ప్రతి నెల 35మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపల్ చైర్మన్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి 1న ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం శనివారం చండూరు గాంధీజీ విద్యా సంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 32వ నెల నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ , గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , లైన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా కోశాధికారి రాపోలు జగదీశ్వర్ , ఎంఆర్ఫ్ కొత్త పాటి సతీష్ ,సంగు జానయ్య పాల్గొన్నారు.



## రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్లగొండ జిల్లా చందంపేట మండలం రేకులగడ్డ గ్రామానికి చెందిన చిలకల జైరాం ఏకంగా రెండు స్టెనోగ్రాఫర్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచాడు. జైరాం ఏప్రిల్ 24న నాగర్ కర్నూల్ కోర్టు పరిధిలో స్టెనోగ్రాఫర్గా ఎంపికవ్వగా, మరల జులై 29న మహబూబాబాద్ జిల్లా కోర్టు పరిధిలోని జిల్లా న్యాయ సేవా సంస్థలో కూడా స్టెనో గ్రాఫర్గా మరోసారి ఎంపికయ్యి ప్రతిభ కనబరిచాడు. సాధారణ రైతు కుటుంబానికి చెందిన జైరాం కష్టపడి చదివి, నిరంతర సాధనతో ఈ విజయాలను అందుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ సర్పంచ్ జలంధర్గౌడ్ , గ్రామస్థులు పేర్కొన్నారు. జైరాం విజయంపై గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, స్నేహితులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## నల్లగొండ పట్టణంలో భారీ ఎత్తున ఆక్రమణల తొలగింపు

**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.వంశీ కృష్ణ ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ను సజావుగా నిర్వహించడం, పాదచారులకు సురక్షితమైన రాకపోకలు కల్పించడం,ప్రజా రహదారులను ఆక్రమణల నుంచి విముక్తం చేయడం లక్ష్యంగా శనివారం నగరంలో ప్రత్యేక ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డీఈఓ కార్యాలయం నుండి దుప్పలపల్లి రోడ్డు వరకు ప్రధాన రహదారిపై నిర్వహించిన46 ఆక్రమణలను తొలగించడంతో పాటు మూడు ప్రధాన జంక్షన్లను పూర్తిగా క్లియర్ చేశారు. ఫుట్పాత్లు పూర్తిగా పాదచారుల వినియోగం కోసమేఅని, వాటిపై ఎటువంటి ఆక్రమణలు ఉండకూడదని అధికారులు పేర్కొన్నారు.ప్రజల భద్రత,ట్రాఫిక్ సౌలభ్యం నగర క్రమబద్ధీకరణ దృష్ట్యా ఇటువంటి ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రధాన రహదారుల వెంట వ్యాపారం




నిర్వహిస్తున్న ప్రతి దుకాణదారుడు తమ ఆక్రమణలను స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలను తొలగించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించడం, అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ జవాన్లు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే రక్తహీనతకు చెక్



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు మరియు రక్త హీనత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ యాక్ పాషాబేగం మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం తీసుకోడం ద్వారా రక్తహీనతకు చెక్ పెట్టొచ్చని తెలిపారు. మహిళలు బెల్లం, పాలు, గుడ్లు, క్యారెట్, బీట్రూట్, ఖర్జూరలతో పాటు, ఆకుకూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవడం ద్వారా సంవృద్ధిగా పౌష్టికాహారం అంది రక్తహీనత నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వినోద్, ఉప సర్పంచ్ సంపత్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి దయాకర్రెడ్డి, వివో పద్మ, ఏఎన్ఎం రజియాబేగం, అంగన్వాడీ టీచర్లు ఉప్పలమ్మ, రేణుక, స్వప్న, ఆశా వర్కర్లు, గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/ నిడమనూరు:** సైబర్ నేరాల పట్ల మహిళలు విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని మహిళా పోలీస్ అధికారులు నౌషిన్ శ్రీవాణి విద్యార్థులకు సూచించారు, తెలంగాణ పోలీస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నిడమనూరు మోడల్ స్కూల్లో పోలీస్ అక్క కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మహిళలు విద్యార్థుల వ్యక్తిగత భద్రత మైలారక్షణకు సంబంధించిన చట్టాలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ రోడ్డు భద్రత, బాల్యవివాహాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమస్యల్లో చిక్కుకున్నప్పుడు 8712674741 నంబర్ కు ఫోన్ చేసి సమస్యకు పరిష్కారం పొందాలని వారు సూచించారు, ఈకార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి పోలీస్ అధికారిని లయ ఉపాధ్యాయులు పోలీసులు పాల్గొన్నారు.



## కృష్ణమూర్తి ఆశయ సాధనకు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం జీవితాంతం పోరాడిన సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకు సిద్ధం కావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంవిఎన్ భవన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కొలిశెట్టి యాదగిరి రావు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ప్రవీణ్, నరేష్ ఎన్నిక





**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలోని ఈజె గార్డెన్లో శుక్రవారం జరిగిన ఏఐవైఎఫ్ డిండి మండల 15వ మహాసభలో మహాసభ అనంతరం మండల నూతన కమిటీని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ శనివారం తెలిపారు. నూతన కమిటి మండల అధ్యక్షులుగా కాంపల్లి ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శిగా ఎలిమినేటి నరేష్, కోశాధికారిగా నాయక్ మధుకర్, ఉపాధ్యక్షులుగా నూనె భూపాల్, కొండల్, సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, బాలపీర్లతో పాటు 19 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాంపల్లి ప్రవీణ్, ఎలిమినేటి నరేష్లు మాట్లాడుతూ డిండి మండల కేంద్రంలో ప్రభుత్వ అగ్రికల్చర్ డిప్లమా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం, పిహెచ్సి 100 పడకల కోసం, యువతకు ఉపాధి కల్పన,కళాశాల హాస్టల్ కోసం ఉద్యమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సిపిఐ డిండి మండల కమిటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిర్లక్ష్యం తగదు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని నకిరేకల్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రెడ్డి, ఎంపీడీవో జి.బ్రహ్మచారి సూచించారు. శనివారం మండల పరిధిలోని చందుపట్ల, మంగళపల్లి గ్రామాల్లో వారు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను, వీధుల్లో పారిశుధ్య నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిపాలన సమర్థవంతంగా సాగేందుకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానీమియా, ఎంపీఓ రజిత, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/అర్వపల్లి :** పిఆర్టియు టిఎస్ జాజిరెడ్డిగూడెం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితందర్ రెడ్డి, తీగల నరేష్, క్రమశిక్షణ కమిటి మెంబర్ కందుకూరి శివ శంకర్లు శనివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని సూచించారు. నూతన కమిటి మండల అధ్యక్షులుగా ఉల్లెందుల సైదులు, ప్రధాన కార్యదర్శిగా రెడ్డబోయిన సైదులు, మండల అసోసియేట్ అధ్యక్షులుగా ఆర్. మల్లికార్జున్, మహిళా అసోసియేషన్ అధ్యక్షులుగా ఏ. ఉపదేశ, ఉపాధ్యక్షులుగా డి. సూర్య, కార్యదర్శులుగా వై. సుధాకర్ రెడ్డి, బి. కోదండరామిరెడ్డి, మహిళా కార్యదర్శులుగా జి. మంజుల, కె. పుష్పలతలను ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, సీనియర్ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రారెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గన్నపురెడ్డి చంద్రారెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొ న్నారు. మండలంలో నిమనిమద్దే గ్రామానికి చెందిన గన్నపురెడ్డి చంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి పార్టీ జెండాను కప్పి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, నాయకులు మక్కా బుచ్చి రాములు పాల్గొన్నారు.



## ప్రశస్ట్ యాప్‌పై అవగాహన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు కోసం ప్రతి పాఠశాల ప్రశస్ట్ అప్‌లో అస్సెస్మెంట్ చేయాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారితో శనివారం పోచంపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి అధ్యక్షతన అందరికి ప్రశస్ట్ 2.0 పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.ప్రభాకర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై. కృషయ్య, జడ్పీ హెచ్ఎస్ గరల్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, రిసోర్స్ పర్సన్ ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఏళ్ల అశోక్ రెడ్డి, ఆర్ పి సుధామణి పాల్గొన్నారు.

## ఎర్ర చెరువు భూమిని కాపాడాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని ఉండ్రుగొండ సర్పంచ్ ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన ఎర్రచెరువు భూమిని కబ్జాదారులు మింగేశారు. ఈ చెరువు దాదాపు 75 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉండగా, 20 ఎకరాలు కబ్జాకు గురికావడం జరిగింది. భూమి విలువ సుమారు 15 కోట్ల పై చిలుకు ఉంటుంది. చెరువు చుట్టూ ఉన్న గవర్నమెంట్ వేసిన హద్దురాళ్లను జెసిబిలతో తొలగించి అక్రమించడం జరిగింది. భారీ ఎత్తున మట్టిపోసి పొలం చేయడానికి మడుగులుగా మార్చడం జరిగింది. కబ్జాకు గురైన చెరువును ఇరిగేషన్ ఎఈ లు షారుక్, లక్ష్మి నారాయణ లు పరిశీలించారు. రెవిన్యూ అధికారులతో సర్వే చేపిస్తామన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమార్కులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ భూమి అక్రమించిన వారి పేర్లను అధికారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. దీనిపై సమగ్ర సర్వే చేస్తేనే ఎంత భూమి అక్రమణకు గురైందని తెలుస్తుందని అన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ దున్న శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. 2026 నుండి 2029 సంవత్సరాల మధ్యకాలంలో చేపట్టే అభివృద్ధి పనులపై గ్రామసభలో తీర్మానించడం జరిగిందన్నారు. ఈనెల 4వ తేదీ నుండి ప్రతి మంగళవారం వారంతపు కూరగాయల సంతను ఏర్పాటు చేస్తున్నట్లు , సంతను గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, దున్న మనీషా, ప్రదీప్, పోలేబోయిన విజయనాగరాజు పాల్గొన్నారు.



## దళిత క్రైస్తవులకు ఈనెల 10న నల్లదినం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దళిత క్రైస్తవులకు ఈనెల 10న నల్లదినం పాటిస్తున్నట్లు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల్లో దళిత క్రైస్తవుల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేయాలని తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిషప్ సిహెచ్ సాల్మన్‌రాజు, జిల్లా ఫాస్టర్స్ చైర్మన్ రెవ శాంసన్ మామిడి, రెవ. బి. జోవహర్ లాల్, బ్రదర్ మీసాల ప్రభుదాస్ లు మాట్లాడుతూ దేశంలోని రిజర్వేషన్, సంక్షేమ వ్యవస్థలో మత వివక్షకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ భారతదేశంలోని దళిత క్రైస్తవులు, దళిత ముస్లీంలు ఆగస్టు 10వ తేదిన నల్లదినంగా పాటించాలని అదే రోజు ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కు క్రైస్తవులు, పాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర



వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగించాలని పిలుపునిస్తూ 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ఆగస్టు 10న భారతేదశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ షెడ్యుల్ కులాల ఉత్తర్వుపై సంతకం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డైనమినేషన్ బేదం లేకుండా క్రైస్తవులు నల్ల బ్యాడ్జిలు ధరించి ప్రభుత్వ అధికారులకు శాంతియుతంగా వినతిపత్రాలు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు జలగం జెమ్స్,గుంటూరు బాబురావు, క్రిష్టోఫర్, గండమళ్ల ప్రేమ్‌కుమార్, తడంకి కిరణ్ బాబు, జోయాజ్ పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ జీఓలను తక్షణమే రద్దు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తీసుకొచ్చిన ఎస్‌పి వర్గీకరణ చట్టానికి అనుబంధంగా జారీ చేసిన జీఓల వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, వాటిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మాల మహానాడు ప్రతినిధి బృందం శనివారం నల్లగొండలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎంఎస్ నంబర్లు 9, 10, 99 వల్ల మాల సామాజిక వర్గంతో పాటు దాని 25 ఉపకులాలకు తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. సమాన సామాజిక న్యాయం పేరుతో అమలు చేస్తున్న ఈ విధానం ఆచరణలో మాల యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య,రాష్ట్ర కార్యదర్శి ఎన్నమల్ల అనిల్,చింతపల్లి బాలకృష్ణ,చిలుకూరి అభినవ్,చింతపల్లి వెంకన్న,అనుములపూరి సుధాకర్,రావిరాల వరప్రసాద్,బోగరి రవీందర్,ఎర్రమళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘాల బలోపేతానికి సహకారం

**ప్రజాపక్షం/రామన్నపేట** : చేనేత సహకార సంఘాల బలోపేతానికి తనవంతుగా పూర్తిసహకారం ఉంటుందని జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు ఎ.శ్రీనివాసరావు అన్నారు. రామన్నపేట పరిధిలోని లక్ష్మీ సిల్క్ చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన సందర్భంలో కార్మికుల చేనేత కార్మికుల పరిశ్రమ అభివృద్ధికోసం పాలకవర్గాలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర



మంలో ఏడిఓ అఖిల్ రెడ్డి,అధ్యక్షులు లక్ష్మీ సిల్క్ చేనేత సహకార సంఘంఅధ్యక్షులు వనం సుధాకర్,ఉపాధ్యక్షులు వనం బిక్షపతి,కార్యదర్శి బోడ వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ శ్రీమతి చిందం పద్మ,పెండెం అరుణ,మహేశ్వరం అశోక్,తోర్ర రఘు,వనం శ్రీనివాస్,వనం అంబదాస్,చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యం



**ప్రజాపక్షం/హాలియా:** పుట్టిన బిడ్డకు వెంటనే వీలైనంత తొందరగా తల్లి నుంచి వచ్చే మొట్టమొదటి చిక్కటి పసుపు రంగులో ఉండే ముర్రుపాలు పట్టిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు భాగంగా శనివారం మొదటి రోజు అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టర్ ఇబ్రహీంపేటలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి బిడ్డకు ఇచ్చే మొదటి ముర్రుపాలతో పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బాజీదా భేగం,గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరిలోని అర్బన్ కాలనిలో సెక్టర్1 అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ శైలజ మాట్లాడుతూ ముర్రుపాలపై అవగాహ కల్పించారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివి అన్నారు. ఈ కార్యక్రమంలో కే.పద్మ సూపర్ వైజర్ అంగవ్వాడి టిచర్లు, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





## బస్సు సౌకర్యం కల్పిస్తా

**ప్రజాపక్షం/మర్రిగూడ:** దామెర భీమనపల్లి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ఈఎల్‌వి ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్‌వి భాస్కర్ హామీ ఇచ్చారు.దామెర భీమనపల్లి గ్రామ సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్ కలిసి పాఠశాలల్లో ఉన్న సమస్యలను భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఆయన శనివారం రెండు పాఠశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్యతో కలిసి ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్,ఉదావత్ లచ్చిరాం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవరావు, సికిందర్,ఫరంగి,గిరి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



**ప్రజాపక్షం/భువనగిరి** : తాజ్పూర్ గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ గ్రామంలో చేపట్టినటువంటి పలు అభివృద్ధి పనులను ఎంపీఓ దినకర్ పరిశీలించారు. అందులో భాగంగా గ్రామంలో విస్తృత పర్యటన చేసినటువంటి ఎంపీఓ గ్రామంలో కొనసాగుతున్న పలు ప్రధానంగా గత వారం రోజులుగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్‌ని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణ పురోగతిని ఎఫ్ ఎను అడిగి తెలుసుకున్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటడానికి అవసరమైన స్థలాన్ని గౌరవ సర్పంచ్ ఇటీవల చదును చేయించారు.

## ఉద్యమ కారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయక్



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బిల్యా నాయక్ తండా గ్రామానికి చెందిన భూక్యా రమేష్ నాయక్‌ని నియమించినట్లు తుర్కపల్లి మండల ఉద్యమ కారుల సంఘం మండల అధ్యక్షుడు కోట సురేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ శనివారం నాడు భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉద్యమకారుల సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల శ్రీనివాస్, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జి.కృష్ణయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి ఉన్నారు.

## బలమైన కేంద్రంగా తీర్చిదిద్దాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు చేపట్టిన 24 గంటల ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో బూత్‌ల వారీగా విస్తృత పర్యటనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాంపల్లి మండల ఇంచార్జ్ అంకూరి నర్సింహా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంకూరి నర్సింహా బీఎల్ఏ2లను కలిసి బూత్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిరుమామిళ్ల గిరిబాబు,వర్త్య శంకర్ నాయక్,శంకర్,పానగంటి మహేష్ గౌడ్,నాంపల్లి శంకర్,నాగిళ్ల అంజనేయులు,రెడ్డి పాల్గొన్నారు.